# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.08-11-2017 బుధవారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 04-11-2017. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/332 - ది.07-10-2017 శనివారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/333- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు)** వైపు **5 షాపులు, గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ ఉత్తరము వైపు 2 షాపులు, అరండల్ మునిసిపల్ కార్పోరేషన్ కాంప్లెక్స్ (AMC) నందు షాపు నెం.43నకు ఉత్తరము వైపున 8' x 4' = 32 చదరపు అడుగుల ఖాళీ స్థలములో సర్వీసింగ్ టేబుల్ వ్యాపారం చేసుకొనుటకు** మూడు సంవత్సరముల కాలమునకు G.O.Ms.No.21 MA & UD Department, dt.18-01-2013 ప్రకారము లీజుకు కేటాయించుటకు ది.26-09-2017న ఈనాడు దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.13-10-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు కం బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

**గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు)** వైపు **5 షాపులు, గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ ఉత్తరము వైపు 2 షాపులు, అరండల్ మునిసిపల్ కార్పోరేషన్ కాంప్లెక్స్ (AMC) నందు షాపు నెం.43నకు ఉత్తరము వైపున 8' x 4' = 32 చదరపు అడుగుల ఖాళీ స్థలములో సర్వీసింగ్ టేబుల్ వ్యాపారం చేసుకొనుటకు** టెండరు కం బహిరంగ వేలములో పాల్గొన్న హెచ్చు టెండరుదారుల వివరములు ఈ క్రింద పట్టిక నందు తెలియజేయటమైనది. (టెండరుదారుల పూర్తి వివరములు జతపరచబడిన Annexure లో తెలియజేయటమైనది.)

| వ. నెం. | షాపు నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| **గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు) వైపు 5 షాపులు:** | | | | | | | |
| 1 | 13 | టి.బాలయోగేశ్వరరావు | 375000 | 6,15,000 | **9,50,000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | 19 | బి.యస్.యస్. హనుమాన్ | 375000 | 9,09,999 | **10,00,000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 3 | 20 | టి.బాలయోగేశ్వరరావు | 375000 | 8,10,000 | **13,55,000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|
| 4 | 21 | వి.పూర్ణేశ్వరరావు | 375000 | 8,10,000 | **13,85,000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| 5 | 22 | పి.ఆనంద్ | 375000 | 5,21,000 | **14,45,000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (ఉత్తరము) వైపు 2 షాపులు: | | | | | | | |
| 1 | 11 | టి.ఉమామహేశ్వరరావు | 375000 | 4,59,000 | - | 93750 | సింగిల్ టెండరుదారుడు |
| 2 | 14 | వి.గోవిందరావు | 375000 | 4,00,000 | **6,55,000** | 93750 | హెచ్చు టెండరుదారుడు |
| **అరండల్ మునిసిపల్ కార్పోరేషన్ కాంప్లెక్స్ (AMC) నందు షాపు నెం.43నకు ఉత్తరము వైపున 8' x 4' = 32 చ.అడుగుల ఖాళీ స్థలములో సర్వీసింగ్ టేబుల్ వ్యాపారం నిమిత్తము:** | | | | | | | |
| 1 | **8' x 4' = 32 చ. అడుగులు** | యమ్.మధుసూదనరావు | 43,344 | **16,80,000** | - | 10,838 | హెచ్చు టెండరుదారుడు |

పైన తెలియజేయబడిన షాపులకు టెండరు కం బహిరంగ వేలములో టెండరుదారులు గుడ్‌విల్ హెచ్చు మొత్తములో ఆఫరు చేసియున్నందున, వారియొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేసిన తదుపరి జనరల్ కేటగిరి అయిన గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు) వైపు 5 షాపులకు నెలసరి అద్దె రూ.4,950/-లను, గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ ఉత్తరము వైపు 2 షాపులకు నెలసరి అద్దె రూ.3,713/-లను, అరండల్ మునిసిపల్ కార్పోరేషన్ కాంప్లెక్స్ (AMC) నందు షాపు నెం.43నకు ఉత్తరము వైపున 8' x 4' = 32 చదరపు అడుగుల ఖాళీ స్థలములో సర్వీసింగ్ టేబుల్ వ్యాపారం చేసుకొనుటకు నెలసరి అద్దె రూ.3,612/-లను అమలులో ఉన్న GSTతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

**(Rc.N3 -136205/2017)**

3/334- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు** నందు 161 చదరపు అడుగుల విస్తీర్ణము గల 16 షాపులను నూతనముగా నిర్మించటమైనది. షాపు నెం.2, 6, 8, 13, 14లకు మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు ది.26-09-2017న ఈనాడు దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.13-10-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు నందలి షాపు నెం.2, 6, 8, 13, 14లకు మాత్రమే సింగిల్ టెండర్లు దాఖలు చేయగా, టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించబడినది, సదరు షాపులకు దాఖలు చేయబడిన సింగిల్ టెండరు వివరములు ఈ

క్రింది పట్టిక నందు తెలియజేయటమైనది.

| వ. నెం. | షాపు నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 2 | ఊటుకూరు విజయలక్ష్మి | 2,46,974 | 2,46,974 | **2,47,300** | 61,745 | 1,000/- |
| 2 | 6 (S.C) | కె.స్పర్జన్ బాబు | 2,46,974 | **2,48,474** | -- | 61,745 | 400/- (SC Category) |
| 3 | 8 | షేక్ షకీల | 2,46,974 | 2,47,300 | **2,47,974** | 61,745 | 1,000/- |
| 4 | 13 | యన్.రఘునాథ్‌బాబు | 2,46,974 | 2,46,974 | **2,47,000** | 61,745 | 1,000/- |
| 5 | 14 | యన్.శివరాఘువ సుబ్రహ్మణ్యం | 2,46,974 | 2,46,974 | 2,47,800 | 61,745 | 1,000/- |

సదరు టెండరు ప్రక్రియలో షాపు నెం.2నకు శ్రీమతి ఊటుకూరు విజయలక్ష్మి గారు, షాపు నెం.6 (S.C.category)కు శ్రీ కె.స్పర్జన్ బాబు గారికి, షాపు నెం.8నకు శ్రీమతి షేక్ షకీలా గారు, షాపు నెం.13నకు శ్రీయన్.రఘునాథ్‌బాబు గారు మరియు షాపు నెం.14నకు శ్రీయన్.శివరాఘువ సుబ్రహ్మణ్యం గారు హెచ్చు మొత్తము గుడ్‌విల్ ఆఫరు చేసినందున జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు నందలి షాపు నెం.2, 6, 8, 13 & 14 లకు పైన తెలిపిన వారి పేర్లున టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌ను వసూలు చేసిన తదుపరి నెలసరి అద్దె మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము GST తో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N1-136204/2017)

4/335- విజయవాడ నగరపాలక సంస్థలోని **53వ డివిజన్ నందు గల ప్రకాష్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలు, ప్రకాష్‌నగర్, విజయవాడనకు** లీజుకిచ్చుటకుగాను టెండరు కం బహిరంగ వేలము నిర్వహించుటకు ది.25-09-2017న ఈనాడు దినపత్రికలో ప్రకటన యివ్వడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.11-10-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు సీరీయల్ నెం.13లో ప్రకాష్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలు, ప్రకాష్‌నగర్, విజయవాడకు సంబంధించి సీల్డు టెండరులను ఉ.11.00 గం. నుండి సా.3.00 గంటల వరకు స్వీకరించడమైనది. తదుపరి ది.13-10-2017న సా.4.00 గంటలకు ఎస్టేట్ సెక్షను నందు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

పత్రికా ప్రకటన నందు వరుస నెం.13లో తెలుపబడిన విధముగా ప్రకాష్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలు, ప్రకాష్‌నగర్, విజయవాడకు టెండరు బాక్సు నందు దాఖలు చేయబడిన టెండర్లు యొక్క వివరములు మరియు బహిరంగ వేలములో ఆఫర్ చేసిన సంవత్సరపు అద్దె

మొత్తముల వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయుటమైనది.

| వరుస నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన సంవత్సరపు అద్దె మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన సంవత్సరపు అద్దె మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | ఓగిరాల గంగాధర్ రావు | **58,000** | **71,786/-** | -- | **14,500** | హెచ్చు టెండరుదారుడు |
| 2 | తప్పెట్ల సింహద్రి | 58,000 | 58,116/- | -- | 14,500 | -- |

పై పట్టిక నందు ప్రకాష్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలు, ప్రకాష్ నగర్, విజయవాడకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు 2 టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరులో **శ్రీ ఓగిరాల గంగాధర్ రావు** గారు ఆఫరు చేసిన సంవత్సరపు అద్దె రూ.71,786/-లు సీల్డు టెండరు నందు కోట్ చేసినారు. మరియు టెండరుదారుడు టెండరు షెడ్యూల్‌తో చెల్లించిన EMD సోను రూ.21,500/-లను డిమాండ్ డ్రాఫ్ట్‌ల రూపములో చెల్లించినారు.

అందువలన, సదరు కమ్యూనిటీ హాలును సంవత్సరమునకు రూ.71,786/-లు అద్దె మరియు అమలులో గల GSTతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

కావున, ప్రకాష్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలు, ప్రకాష్‌నగర్ టెండరు కం బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము కోట్ చేసిన టెండరుదారైన **శ్రీ ఓగిరాల గంగాధర్ రావు** గారికి సంవత్సరపు అద్దె రూ.71,786/-లు చొప్పున మరియు అమలులో ఉన్న GSTతో కలిపి మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించుటకు ఆమోదించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

**(Rc.N4-103211/2015)**

5/336 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులకు మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తం రెడీమేడ్ ఫ్యాషనబుల్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుట మరియు తద్వారా వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధిపరచుటకుగాను విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్సు నందు 2005 నుండి మరియు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం కాంప్లెక్సు నందు 2011 నుండి రెండు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయబడి నిర్వహించబడుచున్నవి.

బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్సు, చుట్టుగుంట నందు శ్రీ కె.సత్యనారాయణ, ఇన్‌స్ట్రక్టరుగా రూ.10,000/-ల వేతనముతో మరియు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం కాంప్లెక్సు నందు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంటు ఇన్‌స్ట్రక్టరుగా రూ.7,000/-ల వేతనముతో కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్నారు.

పై తెలిపిన ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను స్థాయీ సంఘం వారి అనుమతితో ప్రతి 11 నెలలకు ఒకసారి చొప్పున వారి కాలపరిమితి పొడిగించబడుచున్నది.

స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.7/313, తేది.24-10-16 ప్రకారం వారి కాల పరిమితి ది.29-09-2017తో ముగిసియున్నది.

కావున, శ్రీ కె.సత్యనారాయణ, ఇన్‌స్ట్రక్టరు మరియు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టరు గార్ల సేవలు ఒకరోజు అనగా ది.30-09-2017న నిలుపుదల చేసి మరియొక 11 నెలలు కాలముపాటు అనగా ది.01-10-2017 నుండి ది.29-08-2018 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనముతో కాంట్రాక్టు పద్ధతిపై నెలకు రూ.10,000/-లు మరియు రూ.7,000/-లు చొప్పున చెల్లించుచూ వారి కాల పరిమితి పొడిగించుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.U3-16388/2004)

6/337 - శ్రీ యమ్.రాజ్ కుమార్, సూపరింటెండెంట్ వారు ది.09-06-2017న గల అర్జీ నందు తనకు "Communited Fracture Lateral Malleolus Left Ankle" నిమిత్తం రాయల్ హాస్పిటల్, కస్తూరిబాయిపేట, విజయవాడ నందు ది.28-01-2017 నుండి ది.30-01-2017 వరకు వైద్యము చేయించుకున్నందున, వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.81,420/-లను రీఇంబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ వారు వారియొక్క లేఖ నెం.ఎ.పి.యం.ఆర్.09541 / యన్.టి.ఆర్. వి.యస్.టి. / ఇ.హెచ్.ఎస్. 2017, తేది:22-09-2017 నందు శ్రీ యమ్. రాజ్ కుమార్, సూపరింటెండెంట్ కు వైద్య ఖర్చుల క్రింద రూ.32,045/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున,ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.32,045/-లను (ముప్పై రెండు వేల నలభై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ యమ్. రాజ్ కుమార్, సూపరింటెండెంట్ వారికి చెల్లించుటకుగాను, స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-122255/2017) ; (E.No.161984)

7/338 - శ్రీ టి.సాంబశివరావు, ఆర్.జి.యం వారు ది.08-05-2017న గల అర్జీ నందు తన భార్య అయిన శ్రీమతి టి.కుమారికి "Sepsis Metabolic acikdosis / Hyperkalemia with ARF - Recovering with B/L HDUN-B/L Ureteric Calculi S/p B/L D.J.Stenting" నిమిత్తము విజయ సూపర్ స్పెషాలిటి యన్.ఆర్.ఐ. మెడికల్ కాలేజీ మరియు జనరల్ హాస్పిటల్, గుంటూరు నందు ది.01-01-2017 నుండి ది.05-01-2017 వరకు వైద్యం చేయించినందున వైద్యం నిమిత్తం ఖర్చు చేసిన మొత్తం రూ.54,592/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం పంపగా ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్ వైద్యసేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.APMR.08567/NTR/VST/EHS-2017, dt.08-09-2017 నందు శ్రీమతి టి.కుమారికి వైద్య ఖర్చుల క్రింద రూ.53,329/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియచేసిన మొత్తము రూ.53,329/-లను (యాబది మూడు వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ టి.సాంబశివరావు, ఆర్.జి.యం. గారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C4-117892/2017)

8/339 - శ్రీ కె.బంగారు రాజు, అసిస్టెంటు ఇంజనీరు వారు ది.20-04-2017న గల అర్జీ నందు తన తల్లి గారైన శ్రీమతి కె.సత్యవతికి "Comminuted IT Fracture Left Femur" నిమిత్తము అను హాస్పటల్, విజయవాడ నందు ది.18-02-2017 నుండి ది.22-02-2017 వరకు వైద్యం చేయించినందున వైద్యం నిమిత్తం ఖర్చు చేసిన మొత్తము రూ.59,393/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం పంపగా ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్ వైద్యసేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.APMR.08246/NTR VST/EHS-2017, dt.01-09-2017 నందు శ్రీ కె.బంగారు రాజు, అసిస్టెంటు ఇంజనీరుకు వైద్య ఖర్చుల క్రింద రూ.33,293/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియచేసిన మొత్తము రూ.33,293/-లను (ముప్పై మూడు వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.బంగారు రాజు, అసిస్టెంటు ఇంజనీరు గారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C4-115619/2017)

9/340 - శ్రీ డి.స్టీఫెన్ బాబు, ట్యాప్ ఇన్స్పెక్టరు వారు తన అర్జీ నందు తన కుమారుడైన శ్రీ డి.పృథ్వీ రాజ్‌కు "Carcinorma Gallbladder/Post Laparoscopic Cholecystectomy" నిమిత్తం అను హాస్పటల్, విజయవాడ నందు ది.05-03-2017 నుండి ది.13-03-2017 వరకు వైద్యం చేయించినందున వైద్యం నిమిత్తం ఖర్చు చేసిన మొత్తము రూ.1,69,161/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం పంపగా ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్ వైద్యసేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.APMR.09227/NTR VST/EHS-2017, dt.04-09-2017 నందు శ్రీ డి.స్టీఫెన్ బాబు, ట్యాప్ ఇన్స్పెక్టరుకు వైద్య ఖర్చుల క్రింద రూ.1,63,436/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియచేసిన మొత్తము రూ.1,63,436/-లను (ఒక లక్ష అరవై మూడు వేల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ డి.స్టీఫెన్ బాబు, ట్యాప్ ఇన్స్పెక్టరు గారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C5-120626/2017)

10/341 - శ్రీమతి సి.హెచ్. సుభాషిణి తన అర్జీ నందు వారి భర్త గారైన లేటు సి.హెచ్. కుటుంబరావు, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్ ది.20-03-2017 నుండి ది.23-03-2017 వరకు "Dilated Cardiomyopathy, LBBB, Severe LV dysfunction" ట్రీట్మెంటు నిమిత్తము సెంటిని హాస్పిటల్స్, విజయవాడ నందు ట్రీట్మెంట్ చేయించుకున్నట్లు తెలియపరచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.67,907/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టరు NTR వైద్య సేవ ట్రస్ట్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.APMR 09579/Dr.NTRVST/EHS/2017, dt.22-09-2017 నందు లేటు సి.హెచ్. కుటుంబరావు, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.55,667/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 రీడ్ విత్ జి.ఓ.యం.యస్. నెం.74, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 15-03-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.55,667/-లను (యాభై ఐదు వేల ఆరు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి సి.హెచ్ . సుభాషిణి, W/o.లేటు సి.హెచ్. కుటుంబరావు, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

[Rc.C11-122982/2017 E.No.163012/2017]

11/342 - శ్రీ కె.సైదులు, రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్ తన అర్జీ నందు వారి భార్య గారైన శ్రీమతి కె.కౌసల్యదేవి ది.09-10-2015 నుండి ది.17-10-2015 వరకు "Obstructive Jaundice Carcinoma Head of Pancreas with Distal CBD Stricture" ట్రీట్మెంటు నిమిత్తము ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గాస్ట్రోఎంట్రాలజీ, హైదరాబాదు నందు ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపరచుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.81,632/-లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టరు NTR వైద్య సేవ ట్రస్ట్, గుంటూరు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.APMR 11688/Dr.NTRVST/EHS/2017, dt.10-10-2017 నందు శ్రీమతి కె.కౌసల్యదేవి, భర్త: శ్రీ కె.సైదులు, రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.66,420/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 రీడ్ విత్ జి.ఓ.యం.యస్. నెం.74, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యు.(కె1) డిపార్టుమెంట్, తేది: 15-03-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.66,420/-లను (అరవై ఆరు వేల నాలుగు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ కె.సైదులు, రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి

చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

[Rc.C11-102046/2016, E.No.36051/2016]

12/343 - ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ కె.యల్.రావు, సూపరింటెండెంటు, కోడ్ నెం.3497 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004778/SP/P-2/2017-18, తేది: 06-10-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.28,435/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.28,435/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.14-06-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.15-06-2022 నుండి నెలకు రూ.17,061/-లు చొప్పున శ్రీ కె.యల్.రావు, రిటైర్డు సూపరింటెండెంటు గారి భార్య అయిన శ్రీమతి పి.ఇ.యమ్.సుసాన్ (P.E.M. Susan) గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును. వీరు ప్రభుత్వ ఉద్యోగి అని, తన పదవీ విరమణ పింఛను ప్రతిపాదనలలో శ్రీ కె.యల్.రావు గారు తెలిపిన కారణముగా శ్రీమతి పి.ఇ.యమ్.సుసాన్ గారికి పింఛను చెల్లించవలసిన సందర్భం ఏర్పడినప్పుడు **కరువు భత్యం (D.R) చెల్లించబడదు.**

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ కె.యల్.రావు, రిటైర్డు సూపరింటెండెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-119148/2017) ; (E.No.187896/2017)

13/344 - ది.30-04-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ డి.సుధాకర్‌బాబు, బిల్లు కలెక్టరు, కోడ్ నెం.1628 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004775/SP/P-2/2017-18, తేది: 06-10-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,580/-లు చొప్పున ది.01-05-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,64,643/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.19,580/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.19-04-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.20-04-2022 నుండి నెలకు రూ.11,439/-లు చొప్పున శ్రీ డి.సుధాకర్ బాబు, రిటైర్డు బిల్లు కలెక్టరు గారి భార్య అయిన శ్రీమతి డి.ఇందిర గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ డి. సుధాకర్ బాబు, రిటైర్డు బిల్లు కలెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-128009/2017) ; (E.No.189658/2017)

14/345 - ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ గుర్రం ఏడుకొండలు, డ్రైవరు, కోడ్ నెం.0479 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004779/SP/P-2/2017-18, తేది: 06-10-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.24,935/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.24,935/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.01-07-2022 నుండి నెలకు రూ.14,961/-లు చొప్పున శ్రీ గుర్రం ఏడుకొండలు, డ్రైవరు గారి భార్య అయిన శ్రీమతి గుర్రం పార్వతి గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ గుర్రం ఏడుకొండలు, రిటైర్డు డ్రైవరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-126658/2017) ; (E.No.197833/2017)

15/346- ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ ఇల్లపు కనకారావు, డ్రైవరు, కోడ్ నెం.2711 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC / 004777 / SP / P-2 / 2017-18, తేది: 06-10-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.20,135/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,86,324/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.20,135/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.01-07-2022 నుండి నెలకు రూ.12,081/-లు చొప్పున శ్రీ ఇల్లపు కనకారావు, రిటైర్డు డ్రైవరు గారి భార్య అయిన శ్రీమతి ఇల్లపు లక్ష్మి గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ ఇల్లపు కనకారావు, రిటైర్డు డ్రైవరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-126322/2017) ; (E.No.197837/2017)

16/347 - ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీమతి పి.లక్ష్మి, గార్డెనరు, కోడ్ నెం.5399 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC / 004774 / SP / P-2 / 2017-18, తేది: 06-10-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.9,593/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.3,74,593/-లు ఒకే మొత్తముగాను,
3) శ్రీమతి పి.లక్ష్మి గారి భర్త అయిన శ్రీ పి.చిన్నయ్య గారు శ్రీమతి పి.లక్ష్మి గారు ఉద్యోగము పొందు నాటికే మరణించినట్లుగా మరియు వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయుచూ మరణించిన కారణముగా కారుణ్య నియామకముగా గార్డెనరుగా ఉద్యోగము మంజూరు చేయబడినట్లుగా సర్వీసు రిజిష్టరు నందు ధృవీకరించినందున మరియు 25 సంవత్సరముల లోపు గల సంతానము / కుటుంబ పింఛను పొందుటకు అర్హత గల సంతానం ఎవ్వరూ లేరని, తన పదవీ విరమణ పింఛను ప్రతిపాదనలందు స్వయముగా ధృవీకరించినందున కుటంబ పింఛను చెల్లించుటకు (మంజూరు చేయుటకు) అర్హత / అవకాశం లేదు.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి పి.లక్ష్మి, రిటైర్డు గార్డెనరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవట్మైనది.

(Rc.C11-127235/2017) ; (E.No.204603/2017)

17/348 - ది.30-09-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీమతి నర్రా లక్ష్మి, సీనియర్ అసిస్టెంటు, కోడ్ నెం.4574 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004776/SP/P-2/2017-18, తేది: 06-10-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.21,873/-లు చొప్పున ది.01-10-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) శ్రీమతి నర్రా లక్ష్మి గారి భర్త అయిన శ్రీ వై.యస్.సిహెచ్.బోసు గారు శ్రీమతి నర్రా లక్ష్మి గారు పదవీ విరమణ పొందు నాటికే మరణించినట్లుగా మరియు 25 సంవత్సరముల లోపు గల సంతానం / కుటుంబ పింఛనును పొందుటకు అర్హత గల సంతానం ఎవ్వరూ లేరని తన పదవీ విరమణ పింఛను ప్రతిపాదనలందు స్వయముగా ధృవీకరించినందున కుటుంబ పింఛను చెల్లించుటకు (మంజూరు చేయుటకు) అర్హత / అవకాశం లేదు.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి నర్రా లక్ష్మి, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకు అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవట్మైనది.

(Rc.C11-129692/2017) ; (E.No.188455/2017)

18/349 - ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ ఇల్లపు అప్పారావు, డ్రైవరు, కోడ్ నెం.0457 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC / 004780 / SP / P-2 / 2017-18, తేది: 06-10-2017 నందు 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.26,295/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) శ్రీ ఇల్లపు అప్పారావు గారి మొదటి భార్య అయిన, శ్రీమతి ఇల్లపు అప్పల నరసమ్మ, ది.05-08-1993న మరణించినారు (Certificate Id.52108-D-1286) మరియు వారి సంతానమైన 1) శ్రీమతి యస్. జగదీశ్వరి, 2) శ్రీ ఇల్లపు రాము మరియు 3) శ్రీ ఇల్లపు సత్యనారాయణ వారి తల్లి గారైన శ్రీమతి ఇల్లపు అప్పల నరసమ్మ, మరణించిన తదుపరి తమ తండ్రి శ్రీమతి ఇల్లపు మేరి గారిని రెండవ వివాహము చేసుకొనినారని మరియు తమ తండ్రి శ్రీ ఇల్లపు అప్పారావు, రిటైర్డు డ్రైవరు గారి తదనంతరము వారి సవతి తల్లి (Step Mother) అయిన శ్రీమతి ఇల్లపు మేరి గారికి, కుటుంబ పింఛను లాభములను, విజయవాడ నగరపాలక సంస్థ వారు మంజూరు చేసిన యెడల తమకు ఏ విధమైన అభ్యంతరము లేదని, నోటరీ అఫిడవిట్ ద్వారా తెలిపినారు.
4) పై తెలిపిన మరణ ధృవీకరణ పత్రము, నోటరీ అఫిడవిట్, శ్రీ ఇల్లపు అప్పారావు గారిచే సమర్పించబడిన పదవీ విరమణ పింఛను ప్రతిపాదనలు, మరియు జిల్లా ఆడిట్ అధికారి గారి సిఫార్సు లేఖల ప్రకారము; అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.26,295/-లు చొప్పున, పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.30-06-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటి వరకు, ఆ తదుపరి, సాధారణ కుటుంబ పింఛను ది.01-07-2022 నుండి నెలకు రూ.15,777/-లు చొప్పున, శ్రీ ఇల్లపు అప్పారావు, రిటైర్డు డ్రైవర్ గారి రెండవ భార్య అయిన శ్రీమతి ఇల్లపు మేరికు, కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ ఇల్లపు అప్పారావు, రిటైర్డు డ్రైవరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-126323/2017) ; (E.No.197781/2017)

19/350 - G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-08-2015 ప్రకారం ది.30-06-2016న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ జె.వెంకటేశ్వర రావు, i/c డ్రైవరు గారికి గవర్నమెంటు వారి ఉత్తర్వుల సంఖ్య 51, తేది.08-05-2015గా గల 2015 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004350/SP/P2/2017/2017-18, తేది.06-10-2017 నందు ఈ క్రింద తెల్పిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను నిర్ణయించి సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.8,82,396/-లు ఒకే మొత్తముగాను,

2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూనికేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.22,435/-లు నుండి నెలకు రూ.8,974/-లు చొప్పున మినహాయింపు చేసి మిగిలిన రూ.13,461/-లు చెల్లించవచ్చును.

3) శ్రీ జె.వెంకటేశ్వరరావు, i/c డ్రైవరు గారు ది.30-06-2014న అప్పటికే అమలులో వున్న 58 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరం నెలవారీ పింఛను జూలై-2014 నుండి ఆగష్టు-2015 వరకు 14 నెలలకు చెల్లించబడిన పింఛను మొత్తము రూ.2,80,691/-లు D.R. అరియరు రూ.2,935/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.5,55,374/-లు వెరశి మొత్తము చెల్లించబడిన పదవీ విరమణ పింఛను లాభములు రూ.8,39,000/-లు మాత్రమే. కమ్యూటేషన్ పింఛను లాభములు చెల్లించబడలేదు.

4) శ్రీ జె.వెంకటేశ్వరరావు, i/c. డ్రైవరు గారికి 58 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను లాభములు మొత్తము రూ.8,39,000/-లును, 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భంగా జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004350/KNA/SP/P2/2016-17, తేది.09-03-2017 మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.503, తేది.10-03-2017 ప్రకారం మంజూరు చేయబడిన లాభముల బిల్లు నెం.3541/8/2017 నుండి మినహాయింపు చెయ్యబడినందున గతములో కమ్యూటేషన్ పింఛను లాభములు చెల్లించబడని కారణముగా వారికి మొత్తము కమ్యూటేషన్ పింఛను లాభములు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ జె.వెంకటేశ్వరరావు, రిటైర్డు i/c. డ్రైవరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-112169/2017) ; (E.No.202645/2017)

20/351 - ది.30-04-2015న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ ఆర్.శేషగిరిరావు, ఫౌంటేను క్లీనరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004476/SP/P2/2017-18, తేది.06-10-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.7,49,850/-లు ఒకే మొత్తముగాను,

2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.19,065/-ల నుండి నెలకు రూ.7,626/-లు చొప్పున మినహాయింపు చేసి మిగిలిన రూ.11,439/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ ఆర్.శేషగిరిరావు, రిటైర్డు ఫౌంటెన్ క్లీనరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-132429/2017) ; (E.No.197841/2017)

21/352 - శ్రీ టి.శ్రీరాములు, రిటైర్డు పబ్లిక్ హెల్త్ వర్కరు, PPO No.2896 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డు పెన్షన్‌ను Lr.SA.No.MC/04379/ P-2/2016-17, dt.29-12-16 ద్వారా ది.01-07-2014 నుండి రివైజ్డు పెన్షన్‌ను రూ.18,550/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.2,56,718/-లకు మంజూరు చేసియున్నారు.

1) ది.01-07-2014 నుండి రివైజ్డు పింఛను రూ.18,550/-లు (అక్షరాల పద్దెనిమిది వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి తేది.01-07-2019 నుండి రూ.11,130/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నూట ముప్పై రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంతవరకు పింఛను సదుపాయములు 50/5/7/8/9 ప్రకారం చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డు పింఛను మరియు పదవీ విరమణ పారితోషికము శ్రీ టి. శ్రీరాములు, రిటైర్డు పబ్లిక్ హెల్త్ వర్కరు, PPO No.2896 నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-153456/16)

22/353 - ది.30-06-2017న రిటైర్ అయిన శ్రీ సి.హెచ్. బాలవర్ధి రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కోడ్ నెం.0387నకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004759/P-2/2016-17, తేది.31-08-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.30,725/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను రూ.30,725/-లు (అక్షరాల ముప్పై వేల ఏడు వందల యిరువది ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల లేదా ది.30-06-2022 వరకు ఏది ముందయితే అంతవరకు తదుపరి తేది: 01-07-2022 నుండి రూ.18,435/-లు చొప్పున ఒక్కింటికి (పద్దెనిమిది వేల నాలుగు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ సి.హెచ్. బాలవర్ధి రాజు, రిటైర్డ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, కోడ్ నెం.0387 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-127686/2017)

23/354 - శ్రీ పి.సీతా రామయ్య, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.3688 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు లేఖ నెం.MC/004756/17, P-2/2016, dt.06-08-2017 ద్వారా పెన్షన్ రూ.17,560/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.6,85,757/-లకు మంజూరు చేసియున్నారు.

పింఛను రూ.17,560/-లు (Rupees seventeen thousand five hundred and sixty only) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు ఏది ముందు అయితే అంత వరకు తదుపరి తేది: 01-07-2022 నుండి రూ.10,536/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పది వేల ఐదు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ పి.సీతారామయ్య, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.3688 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

[ Rc.F5-128160 / 2017 ]

24/355 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.25-09-2017 నుండి ది.01-10-2017 వరకు, ది.02-10-2017 నుండి ది.08-10-2017 వరకు, ది.09-10-2017 నుండి ది.15-10-2017 వరకు మరియు ది.16-10-2017 నుండి ది.22-10-2017వ తేదీలతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A No.1/96(B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**<u>ది.08-11-2017 బుధవారం సాయంత్రం గం.04.30 ని.లకు జరుగు</u>**
**<u>స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి</u>**
**<u>అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

25/356 - మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్, నిర్మల శిశు భవన్ వారు ది.02-06-1980 నాటి ధరఖాస్తులో వారు అనాధలు, మానసిక వైకల్యముగల వారికి ఉచిత సేవ చేయుచున్నట్లు కొంత స్థలము లీజుకు కేటాయించవలసినదిగా కోరినారు. విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎ.పి.ఎస్.ఆర్.ఎమ్. మున్సిపల్ హైస్కూలు కాంపౌండులో ఖాళీగా ఉన్న 2,024 చదరపు గజముల స్థలమును లీజుకు కేటాయించుటకు కౌన్సిలు వారి తీర్మానము నెం.1627, ది.04-11-1980 ద్వారా ఆమోదించినారు. సదరు తీర్మానమును అనుసరించి ప్రభుత్వము వారి అనుమతికి లోబడి సదరు స్థలమును నామమాత్రపు వార్షిక అద్దె చదరపు గజమునకు ఒక పైసాపై 25 సంవత్సరముల కాలమునకు ప్రభుత్వము వారి అనుమతికి లోబడి పైన తెలియజేయబడిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ వారికి లీజుకు కేటాయించి ఉత్తర్వులు జారీచేయటమైనది. సదరు లీజుపై నగరపాలక సంస్థ వారు తీసుకున్న చర్యను Ratify చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరటమైనది.

ప్రభుత్వము వారు ఆఫీసు వారు తీసుకున్న చర్యలను Ratify చేసి, పైన తెలియజేయబడిన లీజును ఖరారు చేసి, 25 సంవత్సరములకు లీజు కేటాయించుచూ ది.04-11-1980 నుండి లీజుకాలము అమలులో వచ్చునట్లు G.O.Ms.No.1338 Housing MA & UD Department, dt.19-12-1981 ద్వారా ఉత్తర్వులు జారీచేసినారు. సదరు ఉత్తర్వులను నగరపాలక సంస్థ అమలు చేయటమైనది.

సదరు లీజు కాలపరిమితి ది.03-11-2005 తేదితో 25 సంవత్సరములు పూర్తి అయినందున మరియొక 25 సంవత్సరములు లీజు కాలపరిమితి పొడిగించవలసినదిగా మిషనరీస్ ఆఫ్ చారిటీస్ వారు కోరినందున కౌన్సిలు వారి తీర్మానము నెం.179 ది.31-10-2009 ప్రకారము 25 సంవత్సరములు (ది.04-11-2005 నుండి ది.03-11-2030 వరకు) లీజు కాలపరిమితి పొడిగించుచూ సంవత్సరమునకు అద్దె రూ.12,144/-లుగా నిర్ణయించి ప్రభుత్వము వారి అనుమతికి లోబడి లీజు పొడిగించడమైనది.

ఆఫీసు వారు తీసుకొనిన చర్యను ర్యాటిఫికేషన్ చేయు నిమిత్తం ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుట జరిగినది. ప్రభుత్వము వారి దగ్గర పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వము వారు 25 సంవత్సరములు లీజు కాలపరిమితి పూర్తి అయిన లీజు ప్రాంతములకు తదుపరి లీజు కొనసాగింపు విషయముపై ప్రతిపాదనలు పంపరాదని G.O.Ms.No.120 MA & UD Department, dt.31-03-2011న ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీచేసినారు. గతములో అనుమతించబడిన సదరు లీజుకాలము ది.04-11-2005 నుండి ది.03-11-2030 వరకు గల లీజు కాలమును రద్దుపరచుచూ లీజుకు కేటాయించబడిన ప్రాంగణమును నగరపాలక సంస్థ వారికి స్వాధీనము చేయవలసినదిగా మిషనరీస్ ఆఫ్ చారిటీస్, నిర్మల శిశు భవన్ వారికి నోటీసు జారీచేయటమైనది.

మిషనరీస్ ఆఫ్ చారిటీస్ వారు ది.22-08-2014న గల లేఖలో సదరు స్థలములో లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కట్టడములు నిర్మించుకొని అభివృద్ధి చేసుకొనుట జరిగినదని మరియు అనాధలు, మానసిక వైకల్యము గల పిల్లలను చేర్చుకొని సేవ చేయుచున్నందున సదరు సేవలను గుర్తించి మరియు అప్పుడు సంవత్సరమునకు చెల్లించుచున్న లీజు మొత్తము రూ.12,144/-ల నుండి రూ.24,000/-లు చొప్పున సంవత్సరమునకు చెల్లించుటకు సంప్రదింపులు జరిపిన మీదట లీజుదారులు అంగీకారము తెలియజేసినారు. సదరు లీజు పొడిగించు విషయము స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా, స్థాయీ సంఘము వారు

వార్షిక లీజు అద్దెను రూ.24,000/-లుగా పెంచి, 3 సంవత్సరముల కాలమునకు లీజు పొడిగింపును తీర్మానము నెం.13, ది.19-09-2014 ద్వారా ఆమోదించినారు.

యిందుపై, లీజుదారులైన మిషనరీస్ ఆఫ్ చారిటీస్ (నిర్మల్ శిశు భవన్) వారు నిస్వార్ధ సేవలను వికలాంగులకు, అనాధలకు, వృద్ధులకు అందించుచున్న దృష్ట్యా సదరు లీజును ప్రభుత్వ అనుమతికి లోబడి మరియొక వార్షిక అద్దెను రూ.24,000/-లపై 33 1/3% పెంచి రూ.32,000/-లు అద్దెపై మరియొక 3 సంవత్సరములు అనగా ది.01-10-2017 నుండి ది.30-09-2020 వరకు లీజు పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-37893/2004)

26/357- విజయవాడ నగరపాలక సంస్థ యందున్న వివిధ విభాగములలో నలభై మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు టెండరుదారుడు అయిన M/s.Sierra Software Systems & Sollutions, విజయవాడ వారి ద్వారా పని చేయుచున్నారు. వారి యొక్క సేవల కాల పరిమితి ది.30-11-2017వ తేదీతో ముగియుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ యందున్న వివిధ విభాగములలో కంప్యూటర్ల వ్యవస్థ ద్వారా ఇ-ఫైలింగ్, సమాచార నిర్వహణ యితర పనులతో పాటుగా ప్రభుత్వ సంబంధితమగు అనేక విధులను కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా చేయించుట జరుగుచున్నది. కావున, 40 మంది కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించుటకు వీలుగా ది.01-12-2017 నుండి ది.31-03-2018 వరకు అనుమతి కోరటమైనది. మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.570, ది.21-02-2017 ప్రకారం ఒక కంప్యూటర్ ఆపరేటర్‌కు నెలకు రూ.15,000/-లు ఇచ్చుటకు ఆమోదించినందున EPF మరియు ESI కలుపుకొని నాలుగు నెలల కాలమునకు 40 మందికి అగు ఖర్చు రూ.28,35,000/-లుగా అంచనా తయారు చేయటమైనది.

| *వరుస సంఖ్య* | *వివరములు* | | *రేట్ రూ.* | *ఒక నెలకు* | *మొత్తము రూ.* |
|---|---|---|---|---|---|
| 1 | 40 మంది కంప్యూటర్ ఆపరేటర్లు 4 నెలలు (ది.01-12-2017 నుండి ది.31-03-2018 వరకు) (40 మంది x 4 నెలలు = 160) | 160 | 15000 | ఒక నెలకు ఒక్కరికి | 24,00,000 |
| 2 | ESI 13.36% | | | | 3,20,640 |
| 3 | EPF 4.75% | | | | 1,14,000 |
| | | | | | 28,34,640 |
| **మొత్తము =** | | | | | **28,35,000** |

సదరు అంచనా రూ.28,35,000/-లను 2017-18 విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ముందుంచటమైనది.

(Rc.C6-158690/16)

27/358- విజయవాడ నగరములో ప్రధాన రోడ్లు - మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రముగా ఉంచుటకు (24 x 7) Litter Free Zone చేయుటకు 56 కిలోమీటర్లు 3 షిఫ్టులలో శుభ్రపరచుటకు ఆధునిక పద్ధతులలో నిర్వహించుటకు టెండరు పిలిచి అర్హత కలిగిన సంస్థ M/s.BVG India Limited, Pune వారికి 4 నెలలకు అప్పగించుటకు రూ.1,75,00,000/-లు మంజూరు చేయుచూ ది.29-01-2016న తీర్మానం నెం.531 ద్వారా ఆమోదించియున్నారు.

ది.08-01-2016న Litter Free Zone పనిని M/s. BVG India Limited, Pune వారికి అప్పగించగా ది.27-01-2016 నుండి ప్రారంభించినారు. కానీ వారు పారిశుద్ధ్యం సరిగా నిర్వహించని కారణముగా అనేకసార్లు నోటీసులు జారీ చేయటమైనది. అయిననూ వారి పని విధానము సరిగా లేనందున ది.21-03-2016న కాంట్రాక్టు రద్దు చేయడమైనది.

స్టాండింగ్ కమిటీ వారి తీర్మానం నెం.44/162, తేది.07-05-2016 ప్రకారం 1) తెలుగు యువజన సంఘం ప్రెసిడెంట్ పి.సత్యవతి, 2) బంగారు తల్లి మదర్ థెరిస్సా ప్రెసిడెంట్ శ్రీమతి టి.రమణమ్మ, 3) M/s.దుర్గా భవాని DWCUA గ్రూపు ప్రెసిడెంట్ శ్రీ ఎస్.మల్లేశ్వరరావులలో సదరు Litter Free Zone పనులను నిర్వహించుటకు ది.07-05-2016 నుండి ది.31-08-2016 వరకు Rc.No.A/1130/2014, తేది.04-08-2014 ప్రకారం ఒక వర్కరునకు రోజుకు రూ.303/-లు చొప్పున చెల్లించు విధముగా స్పష్టె ఆర్డర్ ఇవ్వటం జరిగినది. అటులనే పైన పేర్కొన్న మూడు గ్రూపుల వారి శానిటేషన్ వర్కర్లను లిట్టర్ ఫ్రీ ప్రోగ్రామ్ నిర్వహణకు ఆఫీసుకు స్పష్టె చేసినారు.

ది.01-09-2016 నుండి ది.31-03-2017 వరకు 7 నెలలకు Litter Free Zone వర్కు నిర్వహించుటకు అగు వ్యయము రూ.1,33,56,000/-లు టెండర్లు ఆహ్వానించుటకుగాను ది.25-08-2016న కమీషనరు గారు ఆదేశములు జారీ చేసినారు.

ది.02-09-2016న ఈనాడు మెయిన్ ఎడిషన్ దిన పత్రిక నందు ప్రకటన ఇవ్వడం జరిగినది. Litter Free Zone నిమిత్తం 170 మంది వర్కర్లు కావాలని ఒక వర్కరుకు రోజుకు రూ.350/-లు చొప్పున స్పష్టె చేయవలసినదిగా ప్రకటన చేయుట జరిగినది.

సదరు ప్రకటన ప్రకారం 24 మంది టెండరుదార్లు పాల్గొని వారు స్పష్టె రేటును నమోదు చేసినారు. సదరు టెండర్లను ది.14-09-2016న తెరచి కంపారిటివ్ స్టేట్‌మెంట్‌ను తయారుచేసి కమీషనరు గారికి సమర్పించుట జరిగినది. సదరు టెండర్లలో నో లాస్ - నో ప్రాఫిట్ క్రింద 1) పి.సీతారాం, 2) సిహెచ్.శాంతిస్వరూప్, 3) ఆర్.ప్రసాద్‌లు వారి టెండర్లలో రూ.350/-లు చొప్పున ఒకే ధర కోట్ చేసినారు. ముగ్గురు టెండరుదార్లు ఒకే రేటును కోట్ చేసిన కారణముగా వారికి 2015-16 సంవత్సరమునకు సంబంధించిన టర్నోవర్ వివరములను అడుగుటకు అనుమతి కోరుతూ ది.31-08-2016న కాంట్రాక్టు పీరియడ్ పూర్తి అయిన కారణముగా టెండర్లు ఫైనలైజ్ అయ్యేవరకు పాతవారి ద్వారానే ది.01-09-2016 నుండి పని చేయించుటకు అనుమతి కోరడమైనది.

సదరు నోట్పుపై కమీషనరు గారు ది.05-10-2016న N.F. P.No.109 ద్వారా Pl.discuss అని పేర్కొనినారు.

కమీషనరు గారితో చర్చించిన పిమ్మట G.O.Ms.No.279, dt.31-12-2015ను అమలుపరచుటకుగాను సిటీ టాస్క్ ఫోర్సు కమిటీని ఏర్పాటు చేయుట, ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్నమెంటు వారికి ఫైనాన్షియల్ ఎస్టిమేషన్ లేఖ తయారు చేయుట, టెక్నికల్ శాంక్షన్ కొరకు ఇంజనీర్-ఇన్-చీఫ్ వారికి లేఖ తయారు చేయుట మొదలైన పనులతో ముమ్మరమైన చర్యలు జరుగుట వలన G.O.Ms.No.279 ఒకటి, రెండు నెలలలో పూర్తగుననే కారణముచేత టెండర్లను రద్దుపర్చుమని మౌఖికముగా చెప్పిన కారణముగా కాంట్రాక్టర్ల EMD లను తిరిగి వారికి ఇవ్వబడినవి.

ప్రస్తుతం టెండర్లు రద్దు చేసిన కారణముచేత మరియు G.O.Ms.No.279 అమలు చేయుటకుగాను తగు సమయము అవసరమై ఉన్నందున అప్పటి వరకు సదరు పాత గ్రూపులను తప్పనిసరి పరిస్థితులలో వేరే మార్గము లేక వారి చేతనే శానిటేషన్ పనులు కొనసాగించబడుచున్నవి.

స్టాండింగ్ కమిటీ వారి తీర్మానం నెం.256, తేది.06-09-2017 ప్రకారం 06/2017 నుండి 8/2017 నెలలకు బిల్లులను బంగారు తల్లి మదర్ థెరిస్సా DWUCA గ్రూపు ప్రెసిడెంట్ శ్రీమతి టి.రమణమ్మ మరియు తెలుగు యువజన సంఘం ప్రెసిడెంట్ శ్రీమతి పి.సత్యవతి గారి ద్వారా సదరు 170 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు వేతనములు చెల్లించుట జరిగినది.

కమీషనరు గారి ఆదేశముల ప్రకారం సదరు 170 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లచే లిట్టర్ ఫ్రీజోన్ పనులు నిర్వహించుటకుగాను E-Procurement ద్వారా టెండర్లను ఇంజనీరింగు శాఖ ద్వారా పిలుచుటకు యు.ఓ.నోటును పంపటమైనది. టెండర్సుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి కాని కారణముగా సదరు 2 గ్రూపుల వారిచే సెప్టెంబరు-2017 నుండి నవంబరు-2017 వరకు లిట్టర్ ఫ్రీ జోన్ పనులు నిర్వహింపబడుచున్నందున, సదరు 3 నెలలకుగాను, రెండు గ్రూపుల వారికి కాంట్రాక్టు మొత్తము రూ.46,87,410/-లు చెల్లించుటకుగాను టెండర్లు ఖరారు అయిన వెంటనే సదరు గ్రూపులను రద్దుపరచి కాంట్రాక్టరునకు అప్పగించబడునని తెలియపరచుచూ వ్రాసిన ప్రియాంబులు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.F2-152020/2015)

28/359- స్థాయి సంఘం వారి తీర్మానం నెం.272, తేది.06-09-2017 నందు 42 మంది యొక్క పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తెలియపరచినారు. సదరు సమాచారమును ఈ క్రింది పట్టికలో తెలియపరచటమైనది.

| Sl. No. | Div. No. | Name of the Colony | Name of the Worker | S/o. / D/o. / W/o. | Aadhar No. |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | 2 | Nagarjuna Nagar Colony Welfare Association | Dasari Krishna | S/o.Dasari Daniyelu | 590529439656 |
| 2 | 2 | Nagarjuna Nagar Colony Welfare Association | Vemula Siva Naga Raju | S/o.V.Chinna Venkataiah | 309861209161 |
| 3 | 2 | Subba Rao Colony Welfare Association | Bosu Nagamani | W/o.Bosu Srinivasa Rao | 897414853727 |
| 4 | 2 | Kanaka Durga Gezitted Officers Colony Welfare Association | S.Trimurthy | | |
| 5 | 2 | Kanaka Durga Gezitted Officers Colony Welfare Association | T.Ramana | S/o.T.Maha Lakshmi | 864812757834 |
| 6 | 2 | Kanaka Durga Gezitted Officers Colony Welfare Association | P.Perumallu | S/o. Lakshmaiah | 646724479871 |
| 7 | 2 | Dr.Ambedkar Nagar Welfare Association | Orsu Nagendram | | |
| 8 | 2 | C.T.O Colony Welfare Association | Orusu Siva Parvathi | W/o.Orusu Kaleswara Rao | 540339563257 |
| 9 | 3 | Layola Gardens Welfare Association | Gandikota Sriramulu | S/o.Kotaiah (late) | 503803492137 |
| 10 | 3 | Layola Gardens Welfare Association | Juturu Peddintamma | W/o.Juturu Venkateswara Rao | 292446132253 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 11 | 3 | Sri Venkateswara Nagar Colony Welfare Association | Ganireddy Durga Prasad | S/o. Nageswara Rao | 845245365127 |
| 12 | 3 | Sri Venkateswara Nagar Colony Welfare Association | Koppisetty Saraswathi | W/o.Kopisetty Papa Rao(Late) | 894780135355 |
| 13 | 3 | Sri Venkateswara Nagar Colony Welfare Association | Aggibadula Mangamma | W/o.Subba Rao | 494898685601 |
| 14 | 3 | Sri Venkateswara Nagar Colony Welfare Association | B.Gurumurthy | S/o.Maha Lakshmaiah | 742435988658 |
| 15 | 8 | Gayathri Nagar Welfare Association | Pedala Yedukondalu | S/o.Pedala Yedukondalu | 742147687110 |
| 16 | 8 | K.P Nagar Welfare Association | Bangaru Raju | S/o.Nuka Raju | 503780188824 |
| 17 | 8 | K.P Nagar Welfare Association | Kondapaturi Edukondalu | S/o.Nagabhu-shanam | 211410954481 |
| 18 | 8 | K.P Nagar Welfare Association | Muthyala Apparao | S/o.Ganga Raju | 948738838504 |
| 19 | 8 | Teachers Colony Welfare Association | Kovvuri Babji | S/o.Eeranna | 521093914630 |
| 20 | 8 | Teachers Colony Welfare Association | Vithanala Yenkayamma | W/o.Errayya | 251608441698 |
| 21 | 8 | Teachers Colony Welfare Association | Kandula Seetharamulu | S/o.Muttaiah | 396442225810 |
| 22 | 8 | Teachers Colony Welfare Association | Kallepalli. Srinivasa Rao | S/o. Nancharaiah | 676222465978 |
| 23 | 8 | R.T.C Colony Welfare Association | Bathula Venkateswarlu | S/o.Papaiah | 456288884674 |
| 24 | 8 | R.T.C Colony Welfare Association | Pegugonda Srinu | S/o. Hanumanthu | 755995862373 |
| 25 | 8 | R.T.C Colony Welfare Association | Karri Jyogamma | W/o. Lakshmana | 589095746786 |
| 26 | 8 | R.T.C Colony Welfare Association | Pulibujji Mani | W/o. P.Sambaiah | 930068628076 |
| 27 | 8 | R.T.C Colony Welfare Association | Nandyala Ramana | W/o.Vaddeelu | 352040214805 |
| 28 | 8 | R.T.C Colony Welfare Association | Bontha Pujitha | W/o.Rama Krishna | 238535598008 |
| 29 | 9 | Sri Vasavi Kanyaka Parameswari Colony Welfare Association | Tummi Chinna Appa Rao | S/o.Tummi Pedda Venkate-swarulu | 380046891257 |
| 30 | 9 | Sri Vasavi Kanyaka Parameswari Colony Welfare Association | Mothukuri Kamalamma | W/o.Mothukuri Babu Rao | 760631386884 |
| 31 | 9 | Sri Vasavi Kanyaka Parameswari Colony Welfare Association | Battula Anjamma | W/o. Venkateswara Rao | 676001005142 |
| 32 | 11 | J.D.Nagar Residents Welfare Association | Manda Yesu Ratnam | W/o.Manda Subba Rao | 349381505509 |
| 33 | 11 | J.D.Nagar Residents Welfare Association | Bangaru Venkateswara Rao | S/o.Nukaraju | 741288599424 |
| 34 | 11 | J.D.Nagar Residents Welfare Association | Chandram Nukalamma | W/o. Simhachalam | 872350001897 |
| 35 | 11 | Thota Vari Street Residents Welfare Association | Karnati Sivamma | W/o. Narasimha Swamy | 466179535749 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 36 | 11 | Thota Vari Street Residents Welfare Association | Karnati Siddaiah | S/o. Narasimha Swamy | 854912926873 |
| 37 | 13 | K.J. Guptha Municipal Employees Welfare Association | Antharavedi Venkateswara Rao | S/o.Antharavedi Satya Narayana | 398608343434 |
| 38 | 13 | K.J. Guptha Municipal Employees Welfare Association | Pedhala Beebi | W/o.Pedhala Babu | 268953032721 |
| 39 | 13 | Sai Nagar Colony Welfare Association | Patchigolla Bujji | W/o. Patchigolla Ramaswami | 658748030674 |
| 40 | 13 | Kala Nagar Colony Welfare Association | Konda Sivamma | W/o. Venkateswara Rao | 834480883494 |
| 41 | 13 | Raghuram Street Colony Welfare Association | Devarakona Hari Babu | S/o. D.Nageswara Rao (Late) | 558626930866 |
| 42 | 13 | Raghuram Street Colony Welfare Association | Bethapudi Kantha Lakshmi | W/o. Bethapudi Thanika-chalam | 805065328770 |

పైన తెలిపిన ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.06-03-2013న కమీషనరుగారు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారితో సంప్రదింపులు జరిపి RWAS కంట్రిబ్యూషన్ 60% మరియు కార్పోరేషన్ వారి కంట్రిబ్యూషన్ 40% చొప్పున వేతనములు రూ.6,700/-లు చెల్లించు విధముగా 19 కాలనీలలో శానిటేషన్ నిర్వహించుటకు 42 మంది వర్కర్లను ఏర్పాటు చేయటమైనది. సదరు వర్కర్లకు నెలకు రూ.1,12,560/-లు చెల్లించుట జరుగుచున్నది.

రోజువారీ వర్కర్స్‌కు ఇచ్చే వేతనము రూ.11,000/-లు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (R.W.As) క్రింద పనిచేయుచున్న వర్కర్లకు కూడా వర్తింపు చేయవలసినదిగా కోరినారు. గతములో DWACUA / CMEY గ్రూపుల వారికి ఇచ్చే వేతనము అనగా రూ.6,700/-లను R.W.As వారి ఆధ్వర్యంలో పనిచేసే వర్కర్లకు కూడా అదే వేతనము నేటి వరకు విజయవాడ నగరపాలక సంస్థ చెల్లించుట జరుగుచున్నది.

